# TALENT MELA

Sponsored by

## Ministry of MSME

Govt of India

National Institute for Micro, Small And Medium Enterprises (

Yousufguda, Hyderabad.

Organised by Partner Institution

2nd Floor, GALADA TOWERS,
LANE Adjacent to Pantaloons, Besides RATNADEEP Supermarket,
Chikoti Gardens, Begumpet, Hyderabad- 500 016
**O: 040-27763448 / 9, Fax: 66136495**
**Email:** cowe04@gmail.com, WWW.co-we.com

# Talent Mela Report

COWE INDIA in association with ni-msme sponsored by Ministry of MSME had conducted a Talent Mela on 25th July 2015 at ni-msme campus, Yousufguda. A Formal inauguration by Ms.P.Girija, President COWE INDIA with other committee members, Shri.Dr.G.P. Vallabh Reddy , CAO, ni-msme, Shri.K.Surya Prakash Goud, Associate Faculty, ni-msme, Shri.Dr. Upendra Kumar Maurya, Program Director, SEE, ni-msme, Shri.R.Prasad, Associate Faculty had graced the occasion.

ఆంధ్రజ్యోతి

హైదరాబాద్ ● శనివారం
25 జూలై 2015

**నేడు నిమ్స్‌మేలో జాబ్‌మేళా**

**ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ:** భారతీయ మహిళా పారిశ్రామిక వేత్తల సమాఖ్య (కోవే ఇండియా), నిమ్స్ మే సంయుక్త ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం యూసుఫ్‌గూడలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (నిమ్స్‌మే) ప్రాంగణంలో ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి రిజిస్ట్రేషన్‌లు ఉంటాయి. డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ ఉత్తీర్ణులైన వారితో పాటు ఉద్యోగానుభవం ఉన్న నిపుణులు ఈ జాబ్ మేళాలో పాల్గొనొచ్చని తెలిపారు. 25వ తేదీ సాయంత్రం 5గంటల వరకు వివిధ కంపెనీలు తమకు అవసరమైన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేసుకుంటాయి. మరిన్ని వివరాలకు ఫోన్ నెం: 040-27763448/9, 9966315307లలో సంప్రదించాలన్నారు.

శనివారం 25 జులై 2015

ఈనాడు హైదరాబాద్

**నేడు ఉద్యోగ మేళా**

**ఈనాడు-హైదరాబాద్:** కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా, నిమ్స్‌మే ఆధ్వర్యంలో నేడు(శనివారం) జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. యూసుఫ్‌గూడలోని నిమ్స్‌మే క్యాంపస్‌లో ఈ ఉద్యోగ, ట్యాలెంట్ మేళా జరగనుంది. కేర్‌ఇండియా, బాలాజీ స్కాన్ ప్రైవేట్ లిమిటెడ్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్, జీతెటెక్ ఇండస్ట్రీస్, కేఎన్‌బయోసైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, టెర్రాఫర్మా, విజన్‌2కె. ఐకియా, ఎల్‌ఐసీ, హూసిస్ కన్సల్టింగ్, మిటా సొల్యూషన్స్ తదితర సంస్థలు ఈ మేళాలో పాల్గొంటున్నాయని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

All the dignitaries on the dais had motivated the students to be bold to face the interviews boldly and inspired them with good advice and get the jobs. The students were blessed with the good wishes from all the dignitaries.

ఆదివారం, 26 జూలై 2015

స్తే తెలంగాణ

# యువతకు ఉపాధి..
# జాబ్ మేళా'లే వారధి



ఇంటర్వ్యూలో పాల్గొన్న విద్యార్థినులు

- నిరుద్యోగ యువతకు అండగా ఉపాధి మేళాలు
- నిమ్స్‌మేలో జాబ్‌మేళాకు విశేష స్పందన

వెంగళరావునగర్, జూలై 25 : నిరుద్యోగ యువతకు ఉపాధికల్పనలో...వారికి తగిన ఉద్యోగానికి తోడ్పడడంలో జాబ్ మేళాలు అండగా నిలుస్తున్నాయి. వారు ఉద్యోగం కోసం ఎక్కడెక్కడెక్కడికో తిరగకుండా వారి వారి అర్హతలను బట్టి ఉద్యోగాలను ఇవ్వడానికి వివిధ కంపెనీలు ఉపాధి మేళాలకు విచ్చేస్తున్నాయి. దీంతో ఇటు నిరుద్యోగులకు, అటు ఉద్యోగులు అవసరమైన కంపెనీలకు జాబ్‌మేళాలు వారధిగా నిలుస్తున్నాయనడంలో అతిశయోక్తి లేదు. ఈ క్రమంలోనే యూసుఫ్‌గూడ లోని నిమ్స్‌మే ప్రాంగణంలో శనివారం నిర్వహించిన టాలెంట్ మేళా/జాబ్‌మేళాకు నిరుద్యోగుల నుంచి విశేష స్పందన వచ్చింది. కేంద్ర ప్రభుత్వ చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వశాఖ ఆధీనంలోని నిమ్స్‌మే సహకారంతో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ (కోవె) సంస్థ నిర్వహించిన ఈ జాబ్‌మేళాలో టెర్రా ఫార్మా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, బాలాజీ స్కాన్ ప్రైవేట్ లిమిటెడ్, ఐసీఐసీఐ ఇండియా, హ్యూసిస్ కన్సల్టింగ్, జీ ఎస్ ఫోర్ వంటి మొత్తం 15 కంపెనీలు పాల్గొన్నాయి. ఇందులో ఇంజినీరింగ్ (మెకానికల్, ఎలక్ట్రానిక్ తదితర), ఐటీ, టెలీకాలర్, ఎంబీఏ, రిసెప్షనిస్ట్, సేల్స్, రిటైల్, వెబ్ డిజైనింగ్, మార్కెటింగ్ వంటి మరెన్నో ఉద్యోగాలకు ఈ మేళాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. సుమారు 300 కు పైగా నిరుద్యోగులు హాజరైన ఈ మేళాను కోవె ఇండియా అధ్యక్షురాలు గిరిజ, నిమ్స్‌మే సీఏఓ వల్లభ్‌రెడ్డి, ఫ్యాకల్టీ మెంబర్ డాక్టర్ ఉపేంద్ర మౌర్య, అసోసియేట్ ఫ్యాకల్టీ సూర్య ప్రకాశ్‌గౌడ్ తదితరులు పర్యవేక్షించారు.

### అవగాహన కల్పించడం ముఖ్యం..

నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనకోసం ఏర్పాటుచేస్తున్న ఈ జాబ్‌మేళాలతో వారికి ఎంతో మేలు కలుగుతుంది. అయితే అంతకన్నా ముందు వారికి ఇంటర్వ్యూలను ఎలా ఎదుర్కోవాలి, కమ్యూనికేషన్ అండ్ ఇంటర్వ్యూ స్కిల్స్ పెంపొందించుకోవడం వంటి అంశాల్లో ఒకటి, రెండు రోజుల శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించడం ముఖ్యం. ఇందుకోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నాం. ఆగస్టు నెల రెండో వారంలో ఇటువంటి శిక్షణ కార్యక్రమం నిర్వహించే యోచనలో ఉన్నాం.

– వి.విజయ, ప్రోగ్రామ్ మేనేజర్




మేళా ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న నిమ్స్‌మే సీఏవో వల్లభ్‌రెడ్డి

### జాబ్ మేళా ఎంతో ఉపయోగకరంగా ఉంది

నిమ్స్‌మేలో నిర్వహించిన ఈ జాబ్‌మేళా ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఎన్నో కంపెనీలు ఒకేచోట ఇంటర్వ్యూలు నిర్వహించడం వల్ల ఎవరికి ఆసక్తి ఉన్న కంపెనీల్లో, ఆసక్తి ఉన్న జాబ్ ఇంటర్వ్యూలో పాల్గొనే అవకాశం ఉంది.

*– ఎస్.వెంకటేశ్, బీ.టెక్ (మెకానికల్), లంగర్‌హౌజ్*

### ఇటువంటి జాబ్ మేళాలు తరచూ నిర్వహించాలి

ఇటువంటి జాబ్‌మేళాలు తరచూ నిర్వహించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇందుకు సహకరించాలి.

*–షాలివాహనాచార్య, బీ.టెక్, లంగర్‌హౌజ్.*

### అన్ని కంపెనీలు ఒకే గొడుగు కిందకు రావడం ఎంతో ఉత్తమం

ప్రముఖ కంపెనీలు పెద్ద ఎత్తున ఒకే గొడుగు కింద మేళా నిర్వహించి ఇంటర్వ్యూలు ఏర్పాటుచేయడంతో మాలాంటి నిరుద్యోగులకు ఎంతో సదుపాయంగా ఉంది.

*– శివశంకర్, బీ.టెక్ (ఎలక్ట్రానిక్స్) ఎస్.ఆర్.నగర్*

### సమయం వృథాకాకుండా ఉంటుంది

ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఇటువంటి టాలెంట్ మేళా/జాబ్‌మేళాలతో ప్రతిభావంతులైన నిరుద్యోగులకు ఎంతో మేలు కలుగుతుంది. విలువైన సమయం కూడా వృధాకాకుండా ఉంటుంది. ఈ మేళాలో మాకు తప్పకుండా ఉద్యోగం వస్తుందనే నమ్మకం ఉంది.

*–భరత్‌కుమార్, బీ.టెక్*

### నిరుద్యోగ సమస్యకు చక్కటి పరిష్కారం

నిరుద్యోగ సమస్యకు ఇటువంటి జాబ్‌మేళాలు చక్కటి పరిష్కారం చూపిస్తాయి. వీటిని ప్రభుత్వం ప్రోత్సహించాలి. ఇంకా ఇదే విధమైన అభిప్రాయాలను మేళాకు హాజరైన అభ్యర్థులందరూ వ్యక్తం చేశారు.

*–షేక్ వాజిద్, బీ.టెక్, షాద్‌నగర్.*

### సరైన ఉద్యోగాలు కల్పించడమే జాబ్ మేళాల ఉద్దేశ్యం

నిరుద్యోగ యువతకు సరైన ఉద్యోగాలు కల్పించడమే జాబ్‌మేళాల ఉద్దేశమని నిమ్స్‌మే సీఏఓ వల్లభ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు నిమ్స్‌మే, కాన్ఫడెరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ (కోవే) సంయుక్తాధ్వర్యంలో శనివారం యూసుఫ్‌గూడలోని నిమ్స్‌మేలో నిర్వహించిన టాలెంట్‌మేళా/జాబ్‌మేళా ప్రారంభోత్సవ కార్యక్రమానికి వల్లభ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌మేళాలతో నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనంతరం కోవె ఇండియా అధ్యక్షురాలు గిరిజ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యకు జాబ్‌మేళాలు చక్కటి సొల్యూషన్ అన్నారు. కార్యక్రమంలో నిమ్స్‌మే అసోసియేట్ ఫ్యాకల్టీ సూర్యప్రకాశ్‌గౌడ్, ప్రోగ్రాం మేనేజర్ వి.విజయ తదితరులు పాల్గొన్నారు.

– వల్లభ్‌రెడ్డి, నిమ్స్‌మే సీఏవో

We had conducted the Talent mela for the ESDP trained students and other unemployed youth to participate and get the job opportunities with their expertise in that particular trade and qualifications. More than 250 students had attended the Talent Mela.















We had invited 15 companies to participate in the Talent mela to provide the job opportunities to the trained skilled young generation. Companies like, ICICI Prudential, Zetatek, Vision 2K+Inc, Husys Consulting, G4S, Care India, Thermo Group, Balaji Scan P Ltd, CMAC, Tecknowledge, Terra Greens Organic, Meta Solutions, IKEA, KN Biosciences India Pvt Ltd & Navaratna Crop Science Pvt Ltd. Each of the company had shortlisted 9 – 10 candidates in the first round of interview. Final selection will be in the second round.





The students were very happy with the job mela and were requesting to conduct more such vents so that they can attend the interviews at one place.

We would like to thank you all the Officials and the coordinators of ni-msme. With all your support the event was successfully conducted.